ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 13 | జూన్ | 2024 | పేజీలు : 7

## త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



2లో





# పుట్టగొడుగుల్లా... ఇటుక బట్టీలు..!?

- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ
- జోరుగా సాగుతున్న ఇటుక దందా
- ప్రభుత్వానికి పన్ను ఎగ్గొడుతున్న వైనం
- ఏజెన్సీ ప్రాంతాల్లో విచ్చలవిడిగా తయారీ...!
- అసైన్డ్ భూములు, పంటపొలాల్లో బట్టీలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**ఇల్లందు, జూన్ 12, ప్రజా జ్యోతి**

మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఇటుకలను వాడుతున్నారు.. దీంతో వీటికి మంచి గిరాకీ ఉంది. జిల్లాలో పలు గ్రామపంచాయతీలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఏటా రూ. కోట్లలో వ్యాపారం జరుగుతున్నా వీటి నిర్వాహకులు పంచాయతీలకు ఎటువంటి పన్నులు చెల్లించడం లేదు. వ్యాపారంలో రెండు శాతం పన్నులు చెల్లించాలని నిబంధన ఉన్నా సదరు వ్యాపారులు పట్టించుకోవడం లేదు. అధికారులు సైతం పట్టనట్లుగా ఉండడం గమనార్హం. జిల్లాలో సుమారుగా వందలాది ఇటుక బట్టీలు ఉన్నాయి. ఏడాదిలో ప్రతి బట్టిలో దాదాపు రెండు లక్షల నుండి 15 లక్షల వరకు ఇటుకలను కాల్చి ఇష్టానుసారంగా ధర నిర్ణయించి మార్కెట్లో విక్రయిస్తున్నారు. కానీ కొన్ని ఏజెన్సీ గ్రామాల్లోనైతే ఇటుక బట్టి వ్యాపారులు వాగుల్లోనే ఆయిల్ ఇంజన్లు, విద్యుత్ మోటార్ లతో ఇటుకల తయారీ కోసం నీళు ఉపయోగిస్తున్నారు. కొన్ని ఇటుక బట్టీల్లో సైతం విద్యుత్ ను దొడ్డిదారిన వాడుకోవడం విశేషం.. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుంది. ఎటువంటి అనుమతులు లేకుండానే ఎక్కడబడితే అక్కడ అక్రమంగా బట్టీలు నెలకొల్పి వ్యాపారులు రూ. కోట్లు దండుకుంటున్నారు. అంతేకాకుండా అసైన్డ్ భూములు

మిగతా 2లో..

## పండుగ వాతావరణంలో విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన కలెక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 12, ప్రజాజ్యోతి:**

జూన్ 12 పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాల, లక్ష్మీదేవిపల్లి మండలం కొత్తూరు ఎంపీపీ పాఠశాల, గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల మరియు చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు పంపిణీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12 అంటేనే పాఠశాలలు ప్రారంభం మనందరికీ తెలుసు అని, సుమారు 50 రోజుల సెలవులు అనంతరం తిరిగి పాఠశాలలకు విద్యార్థులు వచ్చే రోజు చాలా ముఖ్యమైన ముఖ్యమైనదని ఆమె తెలిపారు. పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం



మిగతా 2లో..

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో





**భద్రాచలం,జూన్ 12,ప్రజాజ్యోతి.**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినిల, విద్యాభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు.

బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని కున వరం రోడ్డులో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తో కలిసి పాఠశాలలో విద్యార్థినిలకు కల్పించిన వసతి సౌకర్యాలను పరిశీ లించారు. ఆయన మాట్లాడుతూ గిరి జన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశా లలో ముఖ్యంగా గిరిజన విద్యార్థి నీలను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బాలికల పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు మాత్రమే పనిచేయాలని, బాలికల మానసిక స్థితి గతులను ఎప్పటకప్పుడు పరిశీలించి వారిలో మనోధైర్యాన్ని నింపాలని అన్నారు.

తిరిగి పాఠశాలలు ప్రారంభమైనందున ఇన్ని రోజులు ఇంటిపట్టున ఉన్న పిల్ల లు పాఠశాల వాతావరణం అలవాటు కావడానికి కొంత సమయం పడు తుందని, అందుకు సంబంధిత హెచ్ ఎంలు, వార్డెన్లు వారు ఇంటిని మరిచి పోయే విధంగా సలహాలు, సూచనలు ఇచ్చి విద్యపై మక్కువ కలిగేలా చూడా లన్నారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువు తున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ వేసవి సెలవులలో అన్ని సౌకర్యాలు ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్లను నియమించి వారి ద్వారా ప్రతి పాఠశాల పర్యవేక్షించి, పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు కల్పించామని, పాఠశాలలకు విద్యార్థిని విద్యార్థులకు సరిపడా మంచాలు, డ్యూయల్ డెస్క్ బల్లలు, ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు, తలుపులకు, కిటికీలకు పెయింటింగ్ వేయించామని, ప్రతి రూంకు ఆల్ఫాబెట్ల ప్రకారం నంబర్స్ వేయించామని, పనికిరాని వస్తువులన్నీ డిస్పోజల్ చేసి వాటితో వచ్చిన పైకమును పాఠశాల వినియోగానికి ఉపయోగించేలా ఆదేశాలు జారీ చేశామని, వెంటి లెటర్స్ కు మెస్ వేయించామని, తరగతి గదులు, గోడలు మరియు వాష్ రూమ్ టాయిలెట్లకు, ప్యాచ్ వర్క్ చేయించి యాసిడ్ మరియు ఫినాయిల్ తో శుభ్రం చేయించామని, అలాగే పాఠశాల ఆవరణ డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఆదేశాలు జారీ చేశామని, పాఠశాల ఆవరణ చుట్టు కాళీ ఉన్న ప్రదేశాలలో పిల్లలకు ఉపయోగపడే మొక్కలను నాటించి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవడానికి సిబ్బందిని నియమించామని, బాలికల పాఠశాలల్లో విద్యార్థినిలు బట్టలు ఉతుక్కోవడానికి బెస్ నిర్మించామని, మంచినీటి ట్యాంకులు, ట్యాపులు ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే బాత్రూములు, టాయిలెట్లు అన్ని శుభ్రం చేయించామని శాసనసభ్యులకు తెలిపారు. అనంతరం తరగతి గదులు, విద్యార్థినిలకు ఏర్పాటుచేసిన మంచాలు, మంచినీటి ట్యాంకులు, ట్యాపులు, పాఠశాల ఆవరణ, డార్మెటరీ, డైనింగ్ హాలు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిగ్రీ, ఇంటర్ కళాశాల వార్డెన్లు పార్వతి, లక్ష్మి ,పాఠశాల హెచ్ఎం సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు పాతర



**దుమ్ముగూడెం, జూన్ 12,ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పరిధిలో గల నందుల చిలక గ్రామంలో గిరిజన సొసైటీ పేరు మీద నడుస్తున్న ఇసుక ర్యాంపులో కొంతమంది రైసింగ్ కాంట్రాక్టర్లు రేగుపల్లి లో నడిపిస్తూ పీసా చట్టాన్ని వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నడి గోదావరి మధ్యలో జెసిబి మిషన్లు పెట్టి ఇసుకను లారీలో ఎత్తి ఒడ్డు పైన డంపు చేస్తు న్నారు. ఇది గిరిజన చట్టాలకు ఇసుక నియమ నిబంధనలకు వ్యతిరేకం దీనిపై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకొనగలరు అని డిమాండ్ చేస్తున్న స్థానికులు. పట్టపగలే నిబంధనలు తుంగలో తొక్కి విచ్చలవిడిగా గోదావరి నుంచి ఇసుకను పట్టపగలే భారీ యంత్రాల ద్వారా తవ్వి వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కుల యొక్క చర్యలు తెలిసి కూడా తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై మండిపడు తున్న స్థానికులు.

# పెండింగ్‌లో ఉన్న ఖాతాలను త్వరితగతిన క్లియర్ చేయాలి



**భద్రాచలం, జూన్ 12, ప్రజాజ్యోతి.**

ట్రైకర్ మరియు ఎం ఎస్ ఎం ఈ యూనిట్లకు సంబంధించి బ్యాంకులో లబ్ధిదారులకు సంబంధించిన లాగిన్ అయ్యి పెండింగ్ లో ఉన్న ఖాతాలను త్వరితగతిన క్లియర్ చేయాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత బ్యాంక్ అధికారులకు ఆదేశించారు. బుధవారం నాడు ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు బ్యాంకర్స్ తో ట్రైకర్ మరియు ఎం ఎస్ ఎం ఈ యూనిట్, గిరిజన రైతులకు క్రాప్ లోన్ లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2020–21 మరియు 2021–22 సంవత్సరములో ట్రైకర్ కు సంబంధించిన యూనిట్లు లాగిన్ అయి పెండింగ్లో ఉన్నవి త్వరితగతిన క్లియర్ చేయాలని, గ్రౌండింగ్ కావలసిన 75 యూనిట్లను త్వరగా గ్రౌండ్ చేయాలని, అదేవిధంగా ఎం ఎస్ ఎం ఈ పథకం కింద బ్యాంకులో పెండింగ్ ఉన్న లోన్ లకు సంబంధించిన ఖాతాలను తెరిచి సంబంధిత లబ్ధిదారులకు వెంటనే లోన్లు అందించాలని అన్నారు. అర్హులైన లబ్ధిదారులను మాత్రం బ్యాంకర్స్ ఇబ్బంది పెట్టవద్దని వీలైనంత తొందరగా అన్ని కంప్లీట్ చేయాలని అన్నారు. మారుమూల ప్రాంతాలలోని ఆదివాసి గిరిజన రైతులు ఎక్కువ శాతం వర్షాధార పంటల మీదనే పంటలు పండించుకోని జీవనం సాగిస్తారని, వర్షం పైనే ఆధారపడతారని వారికి తప్పనిసరిగా క్రాఫ్ లోన్ ఇవ్వాలని అన్నారు. గిరిజన రైతుల వద్ద ధరణి పట్టా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా, అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టా ఏది ఉన్న రైతులకు ఇబ్బంది పెట్టకుండా అర్హత ఉన్నవారికి క్రాప్ లోన్ తప్పనిసరిగా శాంక్షన్ చేయాలని, ఆ దిశగా బ్యాంకర్స్ అందరూ గిరిజన రైతులకు సకాలంలో లోన్లు అందించి వారు పంటలు పండించుకునే విధంగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, హెచ్ఎన్ టిసి అశోక్, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు డ్రా పద్ధతిలో బాల బాలికల ఎంపిక





**భద్రాచలం,జూన్ 12,ప్రజాజ్యోతి.**

గిరిజన బాలబాలికలకు పునాది నుండే విద్యను బలోపేతం చేసి పై చదువులు చదవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి భవనంలోని సమావేశం మందిరములో ఏర్పాటుచేసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాలలకు డ్రా పద్ధతిలో బాల బాలికలను ఎంపిక చేసే ప్రక్రియలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, అన్ని పాఠశాలల్లో పిల్లలకు యూనిఫామ్ నుంచి మొదలుకొని టెస్ట్ బుక్, నోట్ బుక్ క్రీడా వస్తువులు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యపై మక్కువ కలిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రారంభించి తెలుగు మీడియం లోనే కాక భవిష్యత్తులో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు కూడా ప్రారంభి స్తుందని దీనిని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పై చదువులు చదివి ఉత్తమ ర్యాంకులు సాధించి వారి భవిష్యత్తును బంగారు బాటలో పయనించేలా చూసుకోవాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలు కల్పించామని అలాగే గిరిజన విద్య ప్రతిష్టంగా ఉండడానికి చిన్న తరగతి నుండే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి భవిష్యత్తులో వారు ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ధైర్యంగా చదవడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యాను పటిష్టపరిచామని అన్నారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన బాలబాలికలు 699 మంది దరఖాస్తులు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేసామని అన్నారు. పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ సీట్లు సంపాదించిన బాల బాలికలకు ఆయన అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు. మూడవ తరగతిలో 61 మంది, ఐదవ తరగతిలో 30 మంది, ఎనిమిదవ తరగతిలో 30 మంది, బాల బాలికలను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎంఈఓ సమ్మయ్య, ఏసీఎంఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు, పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, ప్రసాద్, రంగయ్య, శ్రీధర్ ,పిల్లల యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికీ ఉచిత కరెంటు ఇవ్వాలి :మాల మహానాడు డిమాండ్

**భద్రాచలం,జూన్ 12,ప్రజాజ్యోతి.**

స్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పడం జరి గిందని అన్నారు.

200 యూనిట్ లోపు ఉచిత కరెంటు లబ్ధిదారులైన కొంతమం దికే ఇవ్వడం ద్వారా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

ప్రతి ఒక్క నిరుపేద కు టుంబానికి కరెంట్ బిల్ పథకం అందేలా చొరవ చూపాలని ప్రభుత్వం కోరారు. కొంతమంది అధికారుల వలన 200 యూనిట్ లోపు బిల్లును పరిగణలో తీసు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో దేగల రాజు హుస్సేన్ శ్యాంసుందర్ ఏ రాజు పేర్ల రామకృష్ణ కొంగ డిలిప్, సందీప్ సామేలు, కనకరాజు, యేసు తదితరులు పాల్గొన్నారు.



## మీట్‌లో ఉత్తమ అవార్డు గ్రహీత ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి




భద్రాచలం, జూన్ 12, ప్రజాజ్యోతి.

ఎస్బీఐ లైఫ్ మెగా మీట్ లో ఉత్తమ అవార్డును ఎస్బీఐ లైఫ్ కొత్తగూడెం శాఖ కు చెందిన, భద్రాచలం వాస్తవ్యులు ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి అందుకున్నారు. కొత్తగూడెం లో జరిగిన మెగా మీట్ లో ఎస్బీఐ లైఫ్ ఆధ్వర్యంలో 2023-24 ఉత్తమ అవార్డు ను అందజేశారు. సుమారు రెండు వందల మందికి పైగా లైఫ్ మిత్రాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ రీజినల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ దీూవీ జయకర్ రావు, ట్రైనర్ దయాకరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి కి ఉత్తమ అవార్డును అందజేశారు. వారు మాట్లాడు తూ ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి గత 7 ఏళ్ళు గా ఎస్బీఐ లైఫ్ లో 91000 వంద లకు పైగా పాలసీలు చేయిస్తూ తమ కస్టమర్ల అభిమానం చొరగొన్నారని అన్నారు. రామ్ ప్రసాద్ రెడ్డి సేవలకు మెచ్చి అనేక జాతీయ, అంతర్జాతీయ వేదికల పై అవార్డులు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ అవార్డు రావ టం పట్ల ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి అవా ర్డులు రావటానికి కారణమైన తమ పాలసిదారులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మరియు వారికి ఎల్లవేళలా తమ సేవలను అందిస్తాను అని అ న్నారు. అదేవిధంగా తనకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్న డి. ఆర్. యం. రవీందర్ రెడ్డి కి, బ్రాంచ్ మేనేజర్ జి. జయకర్ రావు కి, యూ నిట్ మేనేజర్ కిరణ్ కుమార్‌కి మరియు బ్రాంచ్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

## బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు



భద్రాచలం, జూన్ 12, ప్రజాజ్యోతి.

భద్రాచలం మండలంలో జగదీష్ కాలనీ లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఉచిత పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్స్ మరియు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య , హెడ్ మాస్టర్ యస్ యన్ వి రాజా శ్రీనివాసరావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, పెద్దినేని శ్రీనివాస్, తాళ్లపల్లి రమే ష్ గౌడ్, మామిడి పుల్లారావు,గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర , గాడి రాజేష్ ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టేకు దుంగల పట్టివేత

### టేకు కలప దొంగలకు అడ్డగా మారిన చర్ల




చర్ల, జూన్ 12, ప్రజాజ్యోతి

చర్ల మండలం కేంద్రంలో తిప్పాపురం గ్రామం నుండి టాటా ఏసీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను, తాలిపేరు హై లెవెల్ వద్ద పక్కసమాచారంతో అడవిశాఖ అధికారులు పట్టుకున్నారు. టేకు కలప విలువ సుమారుగా లక్ష రూపాయలు పైన ఉంటుందని అడవి శాఖ అధికారులు తెలియజేశారు. అక్రమంగా తరలిస్తున్న వాహనని సీజ్ చేశారు. వాహనాన్ని వదిలి పారిపోయిన దుండగులు. విచారణ చేపట్టిన అడవిశాఖ అధికారులు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాప్రమాణాలు: ఎమ్మెల్యే జారె





ములకలపల్లి, జూన్ 12, ప్రజాజ్యోతి:

తెలంగాణ లో నిరక్షరాస్యతను రూపుమాపటానికి, కాంగ్రెస్ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా విధానాలు అమలు చేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం మండలంలోని జగన్నాథపురం, ములకలపల్లి ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, కోరారు. బాల కార్మికులు లేని సమాజం నిర్మించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. చదువు తోనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందించే పుస్తకాలు, ఏక రూప దుస్తువులను అందజేశారు. జగన్నాథపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో పాఠశాల మొదటి, రెండవ స్థానం వచ్చిన, విద్యార్థులు పడియార్ శృతి, మోటపోతుల జైచరణ్ కార్తీక్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి పుల్లయ్య, ఎంపీడీఓ భారతి ఎంపీఓ లక్షయ్య, ఎం ఈ ఓ శ్రీరాం మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి కో అప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, కారం సుధీర్, కొప్పుల రాంబాబు, అనుమాల సత్య నారాయణ, అజీజ్, కొవ్వకుల గిరి బాబు, ఎండి షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో సైకో పాలన పోయి రామన్న రాజ్యం : తెలుగుదేశం పార్టీ

భద్రాచలం, జూన్ 12, ప్రజాజ్యోతి.



భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నాలుగవసారి ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా కూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ బొమ్మకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ర్యాలీగా శ్రీ సీతారామచంద్ర దేవస్థానానికి చేరుకొని చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితే 11 కొబ్బరికాయలు కొడతామని మొక్కుకున్న తెలుగుదేశం నాయకులు ఆ ముక్కును ఈరోజు ఆలయ ఆవరణలో మొక్కు తీర్చుకున్నారు . అనంతరం ఎన్టీఆర్ విగ్రహాన్ని చేరుకొని ఆంధ్రప్రదేశ్లో సైకో పాలన పోయి రామన్న రాజ్యం వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని నాయకులు తెలియజేశారు. పోలవరం మరియు అమరావతి త్వరితగతిన పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాల్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసం కుంచాల రాజారాం కంభంపాటి సురేష్ కుమార్ కోనేరు రాము అబినేని శ్రీనివాస్ అడుసుమిల్లి జగదీష్ తాళ్లూరు చిట్టిబాబు పోటు వెంకటేశ్వర్లు నూతలపాటి దాసయ్య కొడాలి చంటి రాఘవ రేపాక రాంబాబు గారు దుక్కిపాటి ప్రకాష్ రావు గారు కొండవీటి అశోక్ ఫణి ఉదయ్ కుమార్ చల్లగుండ్ల నాగేశ్వరరావు పల్లెంటి దేశప్ప పరిమి సోమశేఖర్ నాగరాజు వెంగమాంబ సుబ్బారావు గున్నం రమేష్ కృష్ణమోహన్ దారపు నేను కృష్ణ కొండవీటి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ చెక్ పేరుతో గ్యాస్ ఏజెన్సీ ఘరానా మోసం

**- 410 నుంచి 600 వరకు లబ్ధిదారుల నుంచి అక్రమ వసూళ్ళు**




ములకలపల్లి, జూన్ 12, ప్రజాజ్యోతి:

సేఫ్టీ చెక్ పేరుతో గ్యాస్ ఏజన్సీ లు ఘరానా మోసానికి పాల్పడుతున్నాయి. ఒక్కో లబ్ధిదారుడినుంచి 410 నుంచి 600 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. మండలంలోని హెచ్ పి గ్యాస్ ఏజన్సీ వికాస్ గ్యాస్ ఏజన్సీ లో సుమారు నాలుగు వేల మంది కస్టమర్లు ఉన్నారు. ఎజన్సీ ద్వారా కొత్తగూడెం నుంచి వచ్చిన కొందరు కస్టమర్లకు కాల్ చేసి మేము హెచ్ పి గ్యాస్ కంపెనీ వచ్చాము. మీకు ఫ్రీ గ్యాస్ కావాలంటే షేఫ్టీ చెక్ చేయాలని, గ్యాస్ బుక్ తీసుకొని పంచాయితీ కార్యాలయానికి రావాలంటూ ఫోన్ చేస్తూ, అక్కడికి వచ్చిన లబ్ధిదారుల నుంచి 410 రూపాయల నుంచి 600 వరకు వసూలు చేస్తున్నారు. ఇదే తరహాలో బుధ వారం జగన్నాథపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో వీరు తిష్టవేసి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. స్థానికులు ఈ విషయమై నిలదీయడంతో పొంతన లేని సమాధానం చెప్పి, అక్కడ నుంచి జారుకున్నారు. ఈ వ్యక్తులు మండలంలోని పూసుగూడెం, రామచంద్రపురం, చాపరాలపల్లి, మామిళ్ళ గూడెం, గుట్ట గూడెం, సీతాయిగూడెం, ఈ విషయమై స్థానిక హెచ్ పి గ్యాస్ ఏజన్సీ మేనేజర్ ను వివరణ కోరగా మేము వారికి సేఫ్టీ చెక్ చేసినందుకు అరవై రూపాయలు ఇస్తున్నామని, వారు కస్టమర్ల నుంచి డబ్బులు ఏమి తీసుకోవడం లేదంటూ సమాధానం చెప్పడం విడ్డురంగా ఉంది. 410 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్న విషయం అడగగా వాటిని లబ్ధిదారులకు తిరిగి ఇప్పిస్తామని, ఇప్పటి వరకు మండలంలో 600 నుంచి వేయ్యి కలెక్షన్ ల వరకు మాత్రమే సేఫ్టీ చెక్ చేశారని, వసూలు చేసిన డబ్బులు తిరిగి లబ్ధిదారులకు చెల్లిస్తాం అంటూ తెలి పారు. ఇదిలావుండగా మండలంలోని గ్యాస్ ఏజన్సీ లబ్ధిదారుల నుంచి ప్రభుత్వ ధర రూ 842 ఉండగా నలభై నుంచి వంద రూపాయల వరకు అదనంగా వసులు చేస్తున్నట్లు సమాచారం.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబాన్ని పరామర్శించిన దోసపాటి

అశ్వాపురం, జూన్ 12, ప్రజాజ్యోతి:

మండల వాస్తవ్యులు పేట యాదగిరి రీమా శ్రీ కిరాణా షాప్ అశ్వాపురం, సోమవారం సాయంత్రం మణుగూరు మండలం చిక్కుడుగుంట బిటిపిఎస్ ప్లాంట్ దగ్గర బైకు, లారీ ప్రమాదం జరగగా ఆ ప్రమాదంలో గాయపడిన పేట యాదగిరి తమ్ముడు, వారి కూతురు మరియు కుమారుడు ఇద్దరికీ కాలికి, చేతికి ప్యాక్చర్ అయ్యి ఒంటిమీద చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. ఇట్టి విషయం తెలుసుకున్న అశ్వాపురం మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు కిరాణా అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి తగిన సాయం చేస్తా హామీ ఇచ్చి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్కేట్ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, కే. సందీప్, డి. వెంకటేష్, పి ధనంజయ, పి. పుల్లారావు, నరసింహారావు, జి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు .



## బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం





**భద్రాచలం,జూన్ 12,ప్రజాజ్యోతి**

భద్రాచలం మండలంలో శ్రీ నన్నపనేని మోహన్ జడ్పీ హెచ్ ఎస్ హై స్కూల్ లో ప్రొ,, జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టంగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని, నేను కూడా ఈ స్కూల్లోనే చదువుకొని డాక్టర్ అయ్యాను. మీరు కూడా మంచిగా చదువుకొని మంచి స్థాయికి రావలని కోరారు. విద్యార్థులకు బట్టలు, పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా ప్రారంభించారు. ప్రభుత్వ బడులలో చదువులు – మీ పిల్లల జీవితానికి వెలుగులు నింపాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్,నర్రా రాము,తాళ్ళపల్లి రమేష్ గౌడ్,చింతాడి రామకృష్ణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రాత్రి సమయంలో తరలించిన మట్టిని అధికారులు స్వాధీనపరచుకోవాలి

- ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపిన జెసిబి ని సీజ్ చేయాలి
- ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రిపూట మట్టి తోలకాలు జరిపిన ట్రాక్టర్లను సీజ్ చేయ
- ప్రజా సంపద లూటీ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి
- తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ దుమ్ము. మండల కార్యదర్శి దాసరి సాయన్న



**దుమ్ముగూడెం, జూన్ 12,ప్రజాజ్యోతి**

దుమ్ముగూడెం మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పార్టీ ఆధ్వర్యంలో అక్రమంగా తోలిన మట్టిని అధికారులు స్వాధీన పరచుకోవాలని అక్రమ మట్టి తవ్వకాలను నిలుపుదల చేయాలని స్థానిక రెవెన్యూ అధికారి తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి దాసరి సాయన్న మాట్లాడుతూ ఈనెల 7 వ తారీఖున రాత్రి సుమారు 11 గంటల సమయంలో భారీ యంత్రాలైన జెసిబి లతో దుమ్ముగూడెం మండలంలోని కాటాయిగూడెం గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న గుట్ట భూమిని తవ్వి 20 ట్రాక్టర్ల ట్రక్కులతో మట్టి నీ లక్ష్మనగరం గ్రామంలోని సిపిఎం ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ చెరువు పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఇంట్లో కి తోలకాలు జరుపుతున్నారని అన్నారు రాత్రి పగలు తేడా లేకుండా ఈ తోల కాలు జరుగుతున్నాయని అన్నారు ఆధారాలతో సహా స్థానిక రెవెన్యూ అధికారులకి అందించినప్పటికీ కూడా ఇప్పటికీ అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని అన్నారు ప్రభుత్వానికి పన్ను ఎగ్గొడుతూ నిబంధనలు పాటించకుండా ప్రజా సంపదని లూటీ చేస్తున్న వారిపట్ల అధికారులు మెతక వైఖరి అవలంబించడం సరైన పద్ధతి కాదు అని అన్నారు ఇప్పటికైనా రెవిన్యూ మరియు సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా తరలించిన మట్టిని తక్షణమే స్వాధీన పరుచుకోవాలని అర్ధరాత్రి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరిపిన జెసిబి ని తోలకాలు జరిపిన ట్రాక్టర్లను తక్షణమే సీజ్ చేయాలని ప్రజా సంపదను అక్రమ మార్గంలో లూటీ చేయాలని ప్రయత్నించిన వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంపద మట్టిని దోపిడీకి గురికాకుండా తగు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు లేనియెడల భవిష్యత్తులో ప్రజాసంపద కాపాడడం కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు అనంతరం తాసిల్దార్ కి వినతిపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్, పార్టీ సభ్యులు రామ్ శెట్టి , తిరుపతిరావు వీరస్వామి, పున్నమ్మ, కన్నయ్య, మైపా రవి.

## ఏపీ సీఎం ప్రమాణ స్వీకారం సందర్భంగా టీడీపీ, జనసేన సంబరాలు







**మణుగూరు రూరల్, జూన్ 12,ప్రజాజ్యోతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం విజయవాడలో ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని మణుగూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. జనసేన కార్యకర్తలు పట్టణంలో ద్విచక్ర వాహ నాలతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమం త్రిగా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయడం శుభ పరిణా మం అన్నారు. అంబేద్కర్ సెంటర్ నందు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ పూర్వవైభవం వస్తుందని, జగన్ పాలనలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి నోచుకోలేదని గమనించిన ప్రజలు సరైన తీర్పు చెప్పి కూటమికి పట్టం కట్టారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా టిడిపి, జనసేన పార్టీలు భవిష్యత్తులో ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. త్వరలో టిడిపి, జనసేన పార్టీకి మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి ప్రసాద్, మాజీ సర్పంచ్ బచ్చల భారతి, పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడిబాట కార్యక్రంలో ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, జూన్ 12,ప్రజాజ్యోతి**

దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ విచ్చేసి పాల్గొన్నారు. ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి తరువాత విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందించి పాఠశాలలో చదువుల పట్ల ఉత్తమ ప్రతిభ కనబరుచుతున్న విద్యార్థులను అభినందించి ప్రోత్సహిస్తూ ఈ నియోజకవర్గంలో విద్య కోసం నేను అధిక ప్రాధాన్యత ఇస్తానని పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలియజేస్తూ ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు రాబట్టాలని ఉపాధ్యాయులకు సూచిస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎంఈఓ లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టాలి

### సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు



**చర్ల, జూన్ 12,ప్రజాజ్యోతి:**

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నకిలీ విత్తనాలు అరికట్టాలని అమ్మిన వారిపై పిడియాక్ట్ కేసు నమోదు చేయాలని కోరుతూ సిపిఐ న్యూ డెమోక్రసీ చర్ల సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అధ్యక్షతన,చర్ల మండల కేంద్రంలో తాశిల్ ల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి,తాశిల్ ల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాది కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా కోటి 60 లక్షల మంది రైతులు వ్యవసాయం సాగు చేసుకుంటున్నారు. కొన్ని లక్షల మంది రైతులు పత్తి ,మిరప ,వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు సరిపడా విత్తనాలు సరఫరా చేయలేక పోవడం వలన,కొంతమంది దళారులు, వ్యాపారస్తులు ,సిండికేట్ గా ఏర్పడి, రైతులకు నకిలీ విత్తనాలు సప్లై చేసి మోసం చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారుల షాపుల లైసెన్స్ రద్దుచేసి, వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే రుణమాఫీ చేపడతామని చెప్పడం జరిగిందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. పర్మిషన్ లేకుండా నకిలీ విత్తనాలను అమ్ముతూ,వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. విత్తనాలు కొంటే రసీదు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఏ ,యే పంట ఎస్తే, దిగుబడి వస్తుందో,భూసార పరీక్షలు చేసి , రైతులను చైతన్యవంతులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరు నరసింహారావు ఆదిలక్ష్మి , ఇరప సమ్మక్క ,బుర్ర సమ్మక్క, కోట నాగమణి, శ్రీదేవి , కనకమ్మ, భాయమ్మ, సబ్కా నాగలక్ష్మి, వెంకటరమణ, జ్యోతి, జయ ,రామలక్ష్మి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాగుబండి వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే జారే

**ములకలపల్లి, జూన్ 12,ప్రజాజ్యోతి:**

జగన్నాథపురం గ్రామంలో బుధవారం జరిగిన నాగుబండి రామకృష్ణ, రూపావతి దంపతుల కుమారుడు,రాజేష్, ధరణిల వివాహ వేడుకకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కారం సుధీర్, అనుమోలు సత్యనారాయణ, షేక్ జబ్బార్, కొప్పుల రాంబాబు, సురభి రాజేష్, కొవ్వకుల గిరిబాబు, షబ్బీర్, పిడియాల బుజ్జిబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి




**టేకులపల్లి, జూన్ 12, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఉన్నందున అడ్మిషన్లు పెంచుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని బోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలి రోజు పాఠశాల ప్రారంభం అయినందున విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్, విద్యలను అందిస్తున్న ప్రభుత్వ పాంశాలల వైపు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాంశాలలో ఇంగ్లీష్ మీడియం భోదిస్తున్నారని, అడ్మిషన్లు పెంచాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాంశాల హెచ్ఎం జగన్, డీపీఎం నాగజ్యోతి, ఏపిఎం రవికుమార్,సీసీ సునీల్, మాజీ సర్పంచ్ ఇర్ప లక్ష్మీనారాయణ, శేఖర్, రవికూమార్, వీరభద్రం, శ్రీనివాస్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు

**- నాలుగు నెలల నుండి బిల్లులు లేక ఇబ్బందులు**



**టేకులపల్లి, జూన్ 12, ప్రజాజ్యోతి:**

సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఎంఈఓకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకంలో 2023 – 24 విద్యా సంవత్సరంలో గాను నాలుగు నెలలుగా బిల్లులు, ఎక్స్ బిల్లులు, వేతనాలు రావడం లేదన్నారు. తిరిగి పాఠశాలలు ప్రారంభమైన కార్మికుల ఖాతాలలో జమకాని బిల్లులు అయినా గాని కార్మికులు ఏ ఒక్కరోజు పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండకుండా ఉండలేదని తెలిపారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం, మధ్యాహ్నం భోజనం కార్మికులకు వంటలు చేయడానికి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయకపోవడంతో కట్టెల పొయ్యి ద్వారానే వంటలు వండుతూ పొగ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చాలా పాఠశాలలో వంటగదిలే సక్రమంగా లేవని, గతంలో నిర్మించిన ఇరుకుగా ఉండడం శిథిలావస్థకు చేరడం వంటివి కారణంతో ఆరుబయట చెట్ల కింద వంటలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పాఠశాల పున ప్రారంభం అవుతున్నందున కార్మికులకు సకాలంలో వేతనాలు, బిల్లును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె. వీరన్న, కార్మికులు ఈసం. రాణమ్మ, ఈసం.నాగలక్ష్మి, ఎం. మల్లీశ్వరి, పొట్టెమ్మ, రమణ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**ఆళ్లపల్లి, జూన్ 12, ప్రజాజ్యోతి**

ఆళ్ళపల్లి మండల పరిధిలో గల రాఘవాపురం పంచాయతీ గుత్తి కోయ గుంపు నందు బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నీటిని కాచి వడబోసి సేవించాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భవతులు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఇండ్ల పరిసరాల్లో మురికిగుంటలు లేకుండా శుభ్రం చేసుకోవాలని వాటి వలన దోమలు వ్యాప్తిచెంది అనేక విష జ్వరాలకు దారితీస్తుందని సూచించా రు. ఈ కార్యక్రమం నందు ఆళ్ళపల్లి డాక్టర్ ఏ. రేవంత్, ఎంపీవో. బి.శ్రీనివాస రావు ఎంపీపీ. కే. మంజు భార్గవి, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించాలి

**- నూతన జీఎం పర్సనల్‌కు వినతి పత్రం అందజేత**



**మణుగూరు, జూన్ 12, ప్రజాజ్యోతి:**

ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యతో పదోన్నతులు కల్పించాలని కోరుతూ బుధవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి నూతన జిఎం పర్సనల్ (ఐ ఆర్ అండ్ పిఎం)గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. ఆర్ దీక్షితులు కి వినతి పత్రం అందజేసినట్లు ఆపరేటర్స్ నాయకులు యస్ డి నా సర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యసాధనలో ముందు ఉండే ఈ పీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యకు సంబంధించి గత మూడు ఏండ్ల క్రితం కేంద్ర కార్మిక శాఖ అధికారుల మధ్యవర్తిత్వంలో హైదరాబాదులో సింగరేణి యాజమాన్యానికి ఆరు కార్మిక సంఘాలకు కుదిరిన వ్రాతపూర్వక ఒప్పంద నేటికీ అమలు కాలేదని దీంతో అనారోగ్య కారణంగా భారీ యంత్రాలు నడపటానికి అర్హులు కానీ ఆపరేటర్లకు (మెడికల్ అన్ ఫిట్) వారి డిసిగ్నేషన్ మారకుండా న్యాయం చేసే విధంగా ఒక కమిటీని వేసి సమస్య పరిష్కరిస్తామని ఆ ఒప్పందపు సారాంశం నేటికీ కమిటీ వేయని కారణంగా అనేకమంది ఆపరేటర్లు డి ప్రమోట్ అయి జనరల్ మజ్దూర్లుగా పనిచేస్తున్నారని రాత్రింబవళ్లు షిఫ్టులో పనిచేసే ఈపి ఆపరేటర్ల కు న్యాయం చేసే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే ఈ క్రింది సమస్యలు కూడా పరిష్కారం అయ్యే దిశగా చొరవ చూపాలని దీక్షితులు ని మనవి చేశామన్నారు,ఎన్నికల కోడ్ ఎత్తివేసిన నేపథ్యంలో ఆపరేటర్ల ప్రమోషన్ లెటర్లు బి గ్రేడ్ మరియు ఏ గ్రేడ్ ఆర్డర్ లెటర్లు బ్యాక్ డేట్ తో వెంటనే ఇవ్వాలని, కొత్తగూడెం రీజియన్ స్థాయిలో బి గ్రేడ్ గ్రేట్ టెస్ట్ లో క్వాలిఫైడ్ అయి అర్హులైన ఆపరేటర్లకు బ్యాడ్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలని , కొత్తగూడెం రీజియన్ స్థాయితోపాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఓ పెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న రెండేళ్ల సర్వీసు పూర్తిచేసిన "సి" గ్రేడ్ ఆపరేటర్లకు అందరికీ సత్వరమే గ్రేట్ టెస్టులు నిర్వహించి"సి" గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలని కోరామన్నారు, జిఎం పర్సనల్ ఎంతో ఓపికగా సమస్యలు విన్నారని పరిష్కారానికి సానుకూలంగా స్పందించటం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పర్సనల్ డిపార్ట్మెంట్ కు చెందిన ఇతర అధికారులకు కూడా ఆపరేటర్ల ప్రమోషన్లకు సంబంధించి వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దీక్షితులు ని శాలువాతో ఆత్మీయంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# కంపెనీ క్వార్టర్‌లలో కార్మికుడే నివాసం ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి

**- టిబిజికెయస్ నాయకులు నాగెల్లి**



**మణుగూరు రూరల్, జూన్ 12, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మణుగూరు ఏరియా లో నిలిచిన క్వార్టర్ కౌన్సెలింగ్ ల కోసం కార్మికులు ఎదురు చూస్తున్నారని వెంటనే క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ నాయకులు నాగెల్లి తెలియ చేశారు. ఏరియా నందు షెడ్యూల్ ప్రకారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించక పోవడం వల్ల వేలాది రూపాయలు వెచ్చించి కార్మికులు అద్దె నివాసాల్లో అంటూ ఆరికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న క్వార్టర్ ల పై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించవలసిన అధికారులు ఆ దిశగా దృష్టి సారించక పోవడం బాధాకరమైన అంశం అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఖాళీగా ఉన్న క్వార్టర్ లు శిథిలా వస్థకు చేరుతున్నాయని అయన ఆరోపించారు. తద్వారా కంపెనీ విలువైన ఆస్తులు నాశనం అవుతున్నాయని తెలిపారు కౌన్సెలింగ్ నందు క్వార్టర్ పొందిన కార్మికుడికి క్వార్టర్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ అందించాలని ఆయన డిమాండ్ చేశా రు.. ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల కార్మికులు కౌన్సిలింగ్ ద్వారా క్వార్టర్ పొందినప్పుడు ఉన్న ఆనందం కార్మికుడు క్వార్టర్ దగ్గరికి వెళ్లిన తరువాత ఉండ దం లేదని ఆయన తెలియ చేశారు. శిథిలావస్థలో ఉన్న క్వార్టర్ లు ,నాణ్యత ప్రమాణాలు లేని క్వార్టర్ లు కౌన్సెలింగ్ లో పెట్టి కార్మికులకు అంటగట్టడం వల్ల వాటిని వాడకం లోకి తీసుకురావడానికి కార్మిక విలువైన సమయం అంతా కూడా వృదా అవుతుందని తెలిపారు.. నివాసయోగ్యానికి అనుకూలంగా లేని క్వార్టర్ లు కార్మికులకు అందజేయడం వల్ల క్వార్టర్ పొందిన కార్మికులు కార్మిక సంఘాల నాయకుల వెంట పైరవీలు,జి యం అఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేయవలసి వస్తుందని తెలిపారు.కౌన్సెలింగ్ లో క్వార్టర్ పొందిన కార్మికులు క్వార్టర్ దగ్గరికి వెళ్లిన తర్వాత ఆ క్వార్టర్ లలో ప్రైవేట్ వ్యక్తులు నివాసం ఉంటున్నారని వారిని ఖాళీ చేపించడానికి వారితో వాగ్వివాదం చేసుకోవలసి వస్తుందని తెలిపారు..ఏరియా నందు ఉన్న కంపెనీ క్వార్టర్ లలో ఎక్కువగా ప్రభుత్వ టీచర్లు, పారెస్ట్ సిబ్బంది, ప్రైవేట్ కంపెనీలలో పని చేసే వారు, కాంట్రాక్టర్ లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, మణు గూరు పట్టణంలో పేరు ప్రఖ్యాతలు కలిగిన వారి బంధువులు అదిక సంఖ్యలో నివాసం ఉంటున్నారని దీనిని నివారించవలసిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తి నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.. కంపెనీ అందించే ప్రయో జనాలను ప్రైవేట్ వ్యక్తులు పొందుతూ సంస్థకు తీవ్రమైన నష్టం చేస్తున్న పట్టింపు లేనట్టుగా వ్యవహరించడంలో ఉన్న మతలబు ఏమిటో అర్థం కావడం లేదని ఆయన తెలిపారు.. దీనిపైన సంబంధిత అధికారులు దృష్టి సారించి కంపెనీ క్వార్టర్ లో కంపెనీ ఉద్యోగి మాత్రమె నివాసం ఉండే విధంగా తగు చర్యలు చేప ట్టాలని లేని యెడల టి బి జి కె యస్ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియచేశారు

# పాఠశాలలో బస్సులు పునరుద్ధరణతో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలి

**- పర్సనల్ మేనేజర్‌కి వినతి పత్రం అందజేత**

**మణుగూరు, జూన్ 12, ప్రజాజ్యోతి:**



సింగరేణి పాఠశాల పునః ప్రారంభమైంది కనుక బస్సులు పునరుద్ధరణతో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలిని కోరుతూ బుధవారం నాడు ఏరియా సింగరేణి పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాస్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ జి స్వరూపారాణి కి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల బట్టి చదువుకు భిన్నంగా కోల్ బెల్ట్ ప్రాంతంలో సింగరేణి కార్మికుల పిల్లలతోపాటు సమీప గ్రామాల విద్యార్థిని విద్యార్థులలో అక్షర జ్యోతిని వెలిగించడంతో పాటు కళలు క్రీడలలో కూడా వారికి చక్కటి తర్ఫీదునిచ్చి వారి ఉన్నతికి ఎంతగానో దోహద పడ్డాయని, చీకటి సూర్యులు (సింగరేణి కార్మికులు) జగతికి వెలుగునిస్తే, సింగరేణి పాఠశాలలు కోల్ బెల్ట్ ప్రాంతంలో అనేకమంది విద్యార్థిని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాయని చెప్పటంలో అతిశయోక్తి లేదన్నారు, సింగరేణి పాఠశాలలలో కాలంతో పాటు మారుతూ మరింత మెరుగైన విద్యను అందించాలనే ఆశయంతో సెంట్రల్ సిలబస్ విద్యా బోధనకై ఆదే శాలతో పాటు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న సింగరేణి సిఎండి శ్రీ ఎన్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) కి ఇతర డైరెక్టర్లకు ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి మణుగూరు ఏరియా సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా మన్నారు, బుధవారం నుండి ప్రభుత్వ పాఠశాలలతో పాటు సింగరేణి పాఠశాల కూడా పునః ప్రారంభమైంది కానీ స్కూల్ బస్సుల పునరుద్ధరణకు సంబంధించి ఇంకా లాంఛనాలు పూర్తికాని కారణంగా బుధవారం నాడు స్కూల్ బస్సులు రాలేదని దయచేసి గత అనుభవాల దృష్ట్యా వీలైనంత త్వరగా బస్సులు అందుబాటులో ఉండే విధంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సోసైటీ అధికారులు బస్సుల పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు, అలాగే స్కూల్లో డైనింగ్ హాలు లేని కారణంగా చెట్ల కింద స్టూడెంట్స్ భోజనాలు చేయాల్సి వస్తోందని కోతులతో చాలా ఇబ్బంది పడుతున్నారని దయచేసి డైనింగ్ హాల్ నిర్మాణానికి, సెంట్రల్ సిలబస్ పూర్తిస్థాయి విద్యాబోధనకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో దుస్తులు, పుస్తకాల పంపిణి

**ఆళ్లపల్లి, జూన్ 12, ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో 2024 – 25 విద్యా సంవత్సరం ప్రారంభమైనది కావున విద్యార్థిని, విద్యార్థులకు అందరికీ బుక్స్ నోట్ బుక్స్ స్కూల్ డ్రెస్సెస్ కావలసిన అన్ని వసతులు. విద్యార్థులకు అందజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా



విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని మీ చదువుకున్న పాఠశాలకు మీ తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ఆవరణంలో చనిపోయిన మొక్కల ప్రాంతం కొత్త మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి. ఎంపీవో. బత్తుల శ్రీనివాస రావు , మాజీ ఎంపీపీ రేసు ఎల్లయ్య. ప్రభుత్వ. డాక్టర్. ఎ రేవంత్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,పాల్గొన్నారు.

# కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్







**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:**

వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో మున్సిపల్ పరిధిలో ముందస్తు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ బుధవారం కొనసాగింది. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఉదయాన్నే పారిశుద్ధ కార్మికులతో పాటే వెళ్లి అక్కడ దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చే లోపు శానిటేషన్ పనులన్నీ పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల శ్రమను వృధా చేయకుండా పట్టణ ప్రజలందరూ కార్మికులకు సహకరించాలని కోరారు చెత్తను ఎట్టి పరిస్థితిలో బయట వేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ శీను, జవాన్లు అంజాద్, లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణస్వీకారానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు





**ఇల్లందు, జూన్ 12, ప్రజాజ్యోతి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారాన్ని పురస్కరించుకొని బుధవారం ఇల్లందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ, మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబులు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చరిత్రలో మొట్టమొదటిసారిగా చారిత్రాత్మకమైన విజయాన్ని సొంతం చేసుకున్న కూటమి, ఈ రోజు గన్నవరంలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంతో కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజా పరిపాలనకు ప్రారంభం అయ్యిందన్నారు. దేశ, రాష్ట్ర అతిరథ మహారదులు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రం మంత్రులు అమితాషా, జేపీ నడ్డ, సినీ హీరోలు చిరంజీవి, రజనీకాంత్, అలాగే అశ్రేష జనసైంద్రం మధ్యలో 4వ సారి ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారన్నారు. రాష్ట్ర మంత్రులుగా కూటమి నుండి జనసేన అధినేత పిఠాపురం ఏమ్మెల్యే పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఏమ్మెల్యే నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు, ఇంకా మరి కొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారని చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తూ పనిచేస్తారని అందుకు మంత్రుల సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముందడుగు వేస్తుందని ఆకాంక్షించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అరాచకాలు, ఇబ్బందులు పడ బాధితుల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో బలంగా ఉంటుందని ఇప్పటికే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు రాష్ట్ర





నాయకత్వానికి చంద్రబాబునాయుడు అనుమతి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, కారు నర్సన్న, బాబు, దేవరకొండ నవీన్ పొదిలా శ్యామ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మిఠాయిలు పంచిన అభిమానులు



**జూలూరుపాడు, జూన్, 12, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చంద్రబాబు పవన్ కళ్యాణ్ అభిమానులు, పాపకొల్లు గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయు ఆరోగ్య వర్ధిల్లాలని పాడి పంటలు సమృద్ధిగా పండి భవిష్యత్ ప్రజలు నిరంతరం కష్టసుఖాలు పాలుపంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుమ్మడి వెంకటేశ్వర్లు, రావట్ల వెంకటాచారి, తాళ్లూరి వీరయ్య, ధారావత్ నరసింహారావు (డిఎన్ఆర్) జనసేన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ సోనీ, జెడ్పీటీసీ కళావతి



**జూలూరుపాడు, జూన్ 12, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండలం జూలూరుపాడు గ్రామపంచాయతీ పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి నరసయ్య ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ కార్యాక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా జూలూరుపాడు ఎంపీపీ లావుడియా సోనీ, మరియు జడ్పిటిసి కళావతి హాజరై పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు మరిన్ని మౌళిక సదుపాయాలు అందిస్తుందన్నారు, విద్యార్థుల్లో ఎటువంటి తారతామ్యాలు లేకుండా ఉండాలనే చక్కని భావంతో అందరికీ ఒకేరకమైన యూనిఫాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అంకితభావంతో శ్రమించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు ప్రశాంతి గేజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు మీరా సాహెబ్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మండల నోడల్ అధికారి పి సంజీవరావు, ఐకెపి జిల్లా అధికారి ఐకెపి సిసి ధరావత్ నాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

# గ్రామీణ వైద్యుల ఆర్ఎంపి, పిఎంపీల సమన్వయ సమావేశం

**చర్ల, జూన్ 12, ప్రజా జ్యోతి**

జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు చర్లమండలంలో డాక్టర్ శ్రీధర్ అధ్యక్షతన చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొయ్యూరు గ్రామంలో ఆర్. ఎం. పి ,పి. ఎం. పీ ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధి మించి వైద్యం చేయరాదని, ప్రతి జ్వరం కేసును రిజిస్టర్లో నమోదు చేసి, వాట్సాప్ గ్రూప్ ద్వారా వైద్యాధికారులకు తెలియజేయాలని తెలిపారు. యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్ వాడొద్దని, రెండు రోజులు జ్వరం తగ్గని వారిని వెంటనే ప్రభుత్వ హాస్పటల్ కి పంపించాలని, ల్యాబ్ నిర్వాహకులు కచ్చితమైనరిపోర్ట్ఇవ్వాలని, నిర్ధారిత పరీక్ష (ఎలిసా) తోనే డెంగ్యు జ్వరంగా ప్రకటించాలని, ప్రజలను భయాందోళనలకు గురి చేయవద్దని తెలిపారు. గ్రామీణ వైద్యులు పరిధి మించివైద్యం చేసిన వారిపై ,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం వైద్యాధికారి డాక్టర్ దివ్య నాయన, సి. హెచ్. సి. చర్ల వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్, డి. పి. ఎమ్. ఓ సత్యనారాయణ, సిహెచ్ఓ రామలక్ష్మి, హెచ్ . ఈ . ఓ వేణు గోపాల కృష్ణ, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ వైద్య సిబ్బంది, గ్రామీణ వైద్యులు తదితరులుపాల్గొన్నారు.